www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక
గురువారం 14 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## ఇండిగోకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తున్న డైరెక్టరైట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) అందులో భాగంగా ఇండిగోకు తాజా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దాదాపు 1,700 మంది పైలట్లకు నిర్వహించిన సిమ్యులేటర్ శిక్షణలో లోపాలున్నాయని ఆరోపిస్తూ ఏవియేషన్ రెగ్యులేటర్ ఇండిగోకు ఈ నోటీసులు ఇచ్చింది. గత నెలలో ఎయిర్‌లైన్ సంస్థ నుంచి వచ్చిన రికార్డులు, నివేదికలను పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్టు మంగళవారం డీజీసీఏ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఇండిగో నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కమాండ్, ఫస్ట్ ఆఫీసర్ పైలట్‌లతో సహా దాదాపు 1,700 మంది పైలట్‌లకు కేటగిరీ సీ లేదా క్రిటికల్ ఎయిర్‌ఫీల్డ్ శిక్షణ అర్హత లేని సిమ్యులేటర్లతో నిర్వహించారని డీజీసీఏ కనుగొంది. పైలట్‌లు శిక్షణ పొందిన కాలికట్, లేహ్, ఖాట్మండు వంటి కొన్ని విమానాశ్రయాలలోని సిమ్యులేటర్లు కార్యకలాపాలకు అర్హత లేనివని కూడా డీజీసీఏ గుర్తించింది.

# సర్కారుకు షాక్!





- ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నియామకంపై సుప్రీం సంచలనాత్మక తీర్పు
- గవర్నర్ కోటా నామినేషన్లపై మధ్యంతర ఉత్తర్వు సవరణ
- మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలన్నీ రద్దయినట్టేనన్న ధర్మాసనం
- భవిష్యత్ నామినేషన్లు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టీకరణ
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

న్యూఢిల్లీ

గవర్నర్ కోటాలో తెలంగాణ శాసనమండలికి ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. గతేడాది ఆగస్టు 14న సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును ధర్మాసనం తాజాగా సవరించింది. మధ్యంతర ఉత్తర్వు మేరకు తీసుకున్న చర్యలు ఏవైనా రద్దయినట్టేనని పేర్కొంది. మధ్యంతర ఉత్తర్వులోని.. 'తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తున్నాం..' అనే వాక్యాన్ని తొలగిస్తున్నట్లు తెలిపింది. దీంతో 2024 ఆగస్టు 16న ప్రొఫెసర్ కోదండరాం, - మిగతా3లో



## గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!

- ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు
- ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ
- ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది
- ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు"



## నా ప్రాణానికి ప్రమాదం

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!
- 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి
- మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్
- రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలి

## 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు

# అప్రమత్తంగా ఉండాలి



- రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్
- హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు
- ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరించాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. - మిగతా3లో



## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది

- తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోంది
- కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోంది

హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని - మిగతా3లో

# కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారు



- ఆరు గ్యారెంటీల అమలుపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు
- ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారు
- 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదు

హైదరాబాద్

దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు - మిగతా3లో



## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్

- ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు
- రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులు

# ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!

- కంచ గచ్చిబౌలి గ్రీనరీ అంశంలో సుప్రీంకోర్టు సీరియస్..
- కంచ గచ్చిబౌలిలో నరికిన చెట్ల స్థానంలో పచ్చదనం పునరుద్ధరించాలని ఆదేశం
- సవరించిన ప్రణాళికకు తెలంగాణ ప్రభుత్వానికి ఆరు వారాల గడువు
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల భూమిపై వివాదం
- చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ
- అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం తగదని సుప్రీం స్పష్టీకరణ
- చెట్ల నరికివేత నిలిపివేసినట్లు కోర్టుకు తెలిపిన ప్రభుత్వం

హైదరాబాద్

హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తులుగా భావించే కంచ గచ్చిబౌలి ప్రాంతంలో నరికివేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూమి విషయంలో అడవులు, వన్యప్రాణులు, సరస్సులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసేలా సవరించిన ప్రణాళికను ఆరు వారాల్లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన - మిగతా3లో



# జనగామ పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ఇందిరమ్మ కాలనీల వరకు 40 ఫిట్ బీటీ రోడ్డు వెంటనే వెయ్యాలి

**జనగామ,ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ఎల్లంల ఆటో అడ్డ నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ ఏసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీ వరకు వెంటనే 40 ఫీట్స్ బిటి డాంబర్ డబల్ రోడ్డు వేయాలని ప్రమాదాల బారి నుండి ప్రజల్ని కాపాడాలని సిపిఎం పార్టీ జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి డిమాండ్ చేశారు ఈరోజు బాణాపురం ఇందిరమ్మ వెంకటేశ్వర్ల ఆంజనేయ అయ్యప్ప స్వామి గుడి ముందర నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ వరకు గుంతల మయమైన రోడ్డును పరిశీలించి నిరసనగా బాణాపురంలో వరి నాట్లు వేసి నరసన తెలియజేయడం జరిగింది ఈసందర్భంగా బాణాపురం శాఖ కార్యదర్శి ధరవత్ మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలోని 30 వార్డ్స్ కు సంబంధించిన పేద ప్రజలందరికీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఫేస్ వన్ ఫేస్ టు ఫేస్ త్రీ అలాగే కలెక్టర్ ఆఫీస్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన ఏసిరెడ్డి నగర్ గుడిసె వాసులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇవ్వడం జరిగింది. ఈ కాలనీల ప్రజలు ప్రధానంగా ఉపయోగించుకున్న రహదారి మొత్తం గుంతల మయం అయిందని దానివల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈరోడ్డు ఈవిధంగా కావడానికి బాణాపురం వద్ద నిర్మిస్తున్న ఎన్ హెచ్ రోడ్డుకు భారీ వాహనాలు క్రేన్సు రెడీమిక్స్ వాహనాలు లారీలు రావడం వల్ల రోడ్డు కెపాసిటీకి మించి భారీ లోడు ఉండడంవల్ల రోడ్డు ఎక్కడికక్కడికి పగిలిపోయిందని అన్నారు ఈగుంతల రోడ్లలో ఆసుపత్రికి ఆపద సాపత్రికి పోదాం అన్నా కూడా ఆటోలు కూడా రావడం లేదని సొంత వాహనాలపై పోతున్న సందర్భంలో గుంతలలో పడి కాళ్లు చేతులు విరిగాయని గత సంవత్సరం కాలనీవాసి ఒకాయన రోడ్డు గుంతలో పడి కంకర రాయి తగిలి చనిపోయిన ఉదాంతం కూడా ఉండదని వివరించారు. ఈదారి గుండా మండలంలోని 10 గ్రామాల వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తారని తెలిపారు. అలాగే బాణాపురంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులైన అంతర్గత రోడ్లు వీధి దీపాలు మోరీలు కుక్కల సమస్య తదితరాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు రహదారి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తక్షణం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఈ



ప్రాంత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ గాజుల నాగరాజు తాటి వసంత పాముకుంట్ల రేణుక శ్రీపతి మమత కొండ వరలక్ష్మి నరసయ్య కాసుల నీల గుగ్గిళ్ళ పద్మ కుమారి అపర్ణ కూర లక్ష్మి శ్రీనివాస్ కొమురయ్య ఆర్య ఓధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మణుగూరు, ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. ఇళ్ల కోసం, రేషన్ కార్డుల కోసం గత పది సంవత్సరాల నిరీక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చింది అని రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నందుకు నిరుపేదల కడుపు నిండుతుందని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని పార్టీలకు అతీతంగా మంజూరు అవుతాయని, మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని నాలుగు థపాలుగా ఖాతాలో డబ్బులు జమ అవుతాయని ఈ సందర్భంగా తెలియపరచిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీఓ శ్రీనివాస రావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ప్రభుత్వ అధికారులు,



మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత.





**తేదీ: 13-ఆగస్టు-2025**

నాషా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, ముత్యంరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్ టీ జంక్షన్ వద్ద మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ గజ్వేల్ పట్టణ ప్రజలకు యువకులకు ప్రతిజ్ఞ చేయించారులి

**డ్రగ్ రహిత సమాజం మన అందరి బాధ్యత**

**డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం**


**ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ**

డ్రగ్ గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ నియంత్రణ గురించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మన చుట్టుపక్కల వారు మన పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని తెలిపారు, ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. సరదా గురించి తీసుకుంటే డ్రగ్ ఒక వేసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. డ్రక్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. మీకు తెలిసిన వారు మీ చుట్టుపక్కల మీ గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మినా సేవించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా డయల్ 100 కాల్ చేసి తెలుపాలని సూచించారు. డ్రగ్, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకము, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎల్లుండి ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించిన విద్యాశాఖ



PROCEEDING OF THE DIRECTOR OF SCHOOL EDUCATION
TELANGANA:: HYDERABAD
Present: Dr. E. Naveen Nicolas, IAS

Procgs.Rc.No.SPL/DSE/2025 Dt: 12-08-2025

Sub:- School Education Department – Heavy Rain Forecast on 13-08-2025 and 14-08-2025 in the districts of Hanumakonda, Jangaon, Mahabubabad, Warangal and Yadadri Bhuvanagiri – Declaration of Holidays to the Schools in these Districts – Reg.

Ref:- Heavy Rain forecast prediction on 13-08-2025 and 14-08-2025
&&&&

ORDER:-

As per the Meteorological report on both 13-08-2025 and 14-08-2025 very heavy to extremely heavy rainfall is likely to occur at isolated places in Hanumakonda, Jangaon, Mahabubabad, Warangal and Yadadri Bhuvanagiri Districts of Telangana State.

In view of the above it is decided to declare holidays on both 13-08-2025 and 14-08-2025 to all the Government and Private schools in the above districts.

Director, School Education

To,

District Collectors of Hanumakonda, Jangaon, Mahabubabad, Warangal and Yadadri Bhuvanagiri Districts.
District Educational Officers of Hanumakonda, Jangaon, Mahabubabad, Warangal and Yadadri Bhuvanagiri Districts.
The Regional Joint Directors of School Education

**జనగామ,ఆగస్టు 12 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** హనుమకొండ , వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్ జిల్లాలో రేపు, ఎల్లుండి పాఠశాలలకు సెలవులు గ్రేటర్ హైదరాబాదులో రేపు, ఎల్లుండి ఒంటిపూట బడులు భారీ వర్ష సూచన నేపథ్యంలో ఉత్తర్వులు ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ

## నర్మెట్ట ఎం ఆర్ ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు నిర్లక్ష్యానికి గురి జెస్కో ఫౌండర్ ఆవేదన



**జనగామ,ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** నర్మెట్ట: స్థానిక ఎం ఆర్ ఓ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలు గోడలపై గౌరవప్రదంగా ఉంచబడాల్సిన చోట, ఒక మూలగదిలో నేలపై పడేసి శిధిలావస్థలో ఉంచిన దృశ్యం వెలుగులోకి వచ్చింది దుమ్ము, తుప్పు పట్టిన పరికరాల పక్కన, చింపబడ్డ కాగితాల మధ్య ఈ మహనీయుల చిత్రాలు ఉండటం చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు జనగాం విద్యా సామాజిక పౌర సేవా సంస్థ (జెస్కో నిర్మాణం లో ఉన్నది ) వ్యవస్థాపకుడు మొహమ్మద్ థఫ్జిల్ మాట్లాడుతూ "నేను ఒక సంస్థ వ్యవస్థాపకుడిగా మాత్రమే కాదు, ఒక పౌరుడిగా కూడా ఈ దృశ్యం చూసి మండి పడ్డాను. ఈ మహనీయులు మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు, జైళ్లలో కష్టాలు పడ్డారు అగ్నికి ఆహుతి అయ్యారు. అలాంటి వారి ఫోటోలు ఇలా మూలన పడేయడం కేవలం నిర్లక్ష్యం కాదు మన చరిత్రను, విలువలను మర్చిపోవడమే స్వాతంత్ర్య దినోత్సవం దగ్గర్లో ఉన్న ఈ సమయంలో ఇలాంటి పరిస్థితి సమాజానికి తప్పు సందేశం ఇస్తుంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ చిత్రాలను గౌరవప్రదమైన స్థలంలో అమర్చాలి అని తెలిపారు.

## డ్రగ్స్ కి వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిసిపి రాజమహేంద్ర నాయక్



**జనగామ,ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** డ్రగ్స్, ర్యాగింగ్ ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన జనగామ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ ముప్పు దాని దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా కళాశాలల్లో ర్యాగింగ్ ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరుగుతున్నాయా? జరిగితే వెంటనే 100 నంబరుకు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు ఉపాధ్యాయులు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారా అనే అంశంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఆపద వచ్చినా 100 నంబరుకు డయల్ చేసి పోలీసుల సహాయం పొందాలని విద్యార్థులకు సూచించారు 100 కి ఫోన్ చేసి సమాచారం అందించిన వారి వివరాలను ఎవరికీ చెప్పను అని చదువుపై దృష్టి పెట్టి, కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని డిసిపి రాజమహేంద్ర నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు జనగామ ఏసిపి చైతన్, సీఐ దామోదర్ రెడ్డి, ఎస్సై లు చెన్నకేశవులు రాజేష్ నాయక్, కానిస్టేబుల్ ట్రాఫిక్ పోలీసులు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెన లు నిర్మించాలి సీసా శ్రీధర్ గౌడ్



**జనగామ,ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెన లు నిర్మించాలి అని సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యం లో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 15 వ రోజు కు చేరుకున్నాయి ఈ రోజు రిలే నిరాహారదీక్షల ను ప్రారంభించిన రైతు సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు సీసా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఎంఎల్ఏ, ఎంపీ, కలెక్టర్ ల కు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించకపోవడం తో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు అని గానుగుపహాడ్ వంతెన పనులు పూర్తి చేయాలి అని చీటకోడూర్ వంతెన పనుల కు టెండర్ లు పిలిచి పనులు ప్రారంభించాలి అని అన్నారు లేని యెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాము అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల జనగామ జిల్లా అధ్యక్షుడు తీప్పారపు ఆనంద్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అని ఈ నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తరువాత జరగబోయే సంఘటన ల కు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఉద్యమకారుల జనగామ జిల్లా అధికార ప్రతినిధి ఈగం శ్రీనివాస్ మాట్లాడుతూ గా వంతెన వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడంతో నాగపూర్ నుండి తిరుపతి వెళుతున్న కార్ గుంతలో పడి కొంచం లో ప్రాణాలతో బయటపడ్డారు అని వేలాది వాహనాలు వెళ్లే జనగామ హుస్నాబాద్ రహదారి లో ఉన్న వంతెన పనులు వెంటనే చేపట్టకుంటే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇల్లు,కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జేరిపోతుల రాజయ్య,గండి నాగరాజు,భిక్షపతి,చెరుకూరి శ్రీను,సంపత్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో బోడేపూడి నగర్ గ్రామవాసులు

**సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

**మణుగూరు, ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం బోడెపుడి నగర్ గ్రామ శాఖ సమావేశం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను అక్కడ ప్రజలతోటి మాట్లాడి పరిశీలించారు. కాలువ పూడిక తీయకపోవడం వల్ల 12 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురవుతుందని కాలువ పూడిక విషయంలో పంచాయతీ సెక్రటరీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఎదుర్కొనే సమస్యల పట్ల ముత్యాలమ్మ నగరు, గుట్ట మల్లారం పంచాయతీ సెక్రటరీలు నిర్లక్ష్య ధోరణి కనపడుతుందని అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెత్త రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిందని వర్షాలు వచ్చి పోయిన నేటికీ బ్లీచింగ్ పౌడర్ చల్ల లేదని దోమలు మందు పిచికారిచేయలేదని రెండు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎక్కడ పూర్తిస్థాయిలో చల్ల లేదని అన్నారు. బోడేపూడి నగర్ లో సీసీ రోడ్లు నిర్మించాలని, ప్రజలు వాళ్ళంతట వాళ్ళు డబ్బులు చందాలు వేసుకొని వీధిలైట్లు ఏర్పాటు చేసుకున్నామని గ్రామస్తులు చెపుతున్నారు. ప్రజా పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్య ధోరణి సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు తోట పద్మ, శాఖ కార్యదర్శి కతిజా బేగం, ప్రసాద్ బాబు, గ్రామవాసులు ఎం. జ్యోతి, ఎం.పద్మ, సరస్వతి, కృష్ణవేణి, స్వర్ణ, విమల, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకలి అంచున దిందా గ్రామం.

సిర్పూర్ నియోజకవర్గంలోని చింతలమానెపల్లి మండలం దిందా గ్రామ ప్రజలు,తాము గత 50 ఏళ్ల నుండి చేసుకుంటున్న పోడు భూమిని లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా భూమి మాకు కావాలని దిందా గ్రామం నుండి 375 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకుని హైదరాబాద్ వరకు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్న పోడు రైతులు ములుగు మండలం వంటిమామిడి వద్ద పాదయాత్రగా చేస్తున్న దిందా గ్రామం పోడు రైతులకు సంఘీభావం తెలిపి బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మీకు అండగా ఉంటారని భరోసానిచ్చిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు అసత్యపు పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తూ పేద ప్రజల భూములను గుంజుకోవడం చాలా దుర్మార్గమన్నారు ఎన్నో ఏండ్లనాటి తాతలు ముత్తాతలు కాలం నాటి పోడు భూములను రైతులు సాగు చేసుకుంటూ ఉంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విధాన ల వలన దుర్మార్గపు పాలన అధికార బలంతో రైతుల పోడు భూములను సాగు చేయనివ్వకుండా ప్రోక్ లైనర్లు జెసిపిలు పెట్టి గ్రామంలో ఉండే పేద ప్రజలను రైతులను తరిమికొట్టే ప్రయత్నం ఫారెస్ట్ అధికారులు చేపట్టడం చాలా సిగ్గుచేటని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పిచ్చి పరాకాష్ట చేరిందని మండిపడ్డారు స్థానికంగా ఉన్న బిజెపి ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం కాంగ్రెస్ బిజెపి దోస్తానాకు నిదర్శనం అని తెలిపారు గతంలో సీతక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి మాట తప్పిన సీతక్క ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు ఈరోజు ఎస్టీలు సిర్పూర్ కాగజ్నగర్ నియోజకవర్గం నుండి మాభూమి మాకు కావాలని పాదయాత్ర చేయడం సిగ్గుచేటు అన్నారు ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే ఈ పాదయాత్ర చేస్తున్న పోడు రైతుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే పోడు భూములకు కూడా పట్టాలిస్తామని మాట తప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హామీల అమలులో పూర్తిగా ఫెయిల్ అయిందని తెలిపారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఎస్టీలకు పోడు భూములను దున్నుకునే విధంగా పంటలు పండించుకునే విధంగా వారికి హక్కులను కల్పిస్తూ కొన్ని లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలని ఇచ్చి ఎస్టీలను పేద బీసీలను ఆదుకున్న ఘనత కేసిఆర్ ది అన్నారు కొన్నిచోట్ల పేద బీసీలకు ఎస్టీలకు పోడు పట్టాలను ఇవ్వలేనందున దురదృష్టవశాత్తు ప్రభుత్వం పోవడం వలన మిగిలిన వారికి పోడుపట్టాలను ఇవ్వలేకపోయామని తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పోడు రైతులకు పట్టాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు పాదయాత్రగా వస్తున్న ఈ పోడు రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే వారికి పోడుపట్టాలను హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అటవీశాఖ మంత్రి కొండా.సురేఖ. ఈ కార్యక్రమంలో రైతులుమనోహర్ పటేల్, ప్రశాంత్ తదితరులున్నారు




# అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

**రైతులపై నిరంకుశ సత్వాన్ని అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం**

**సామాన్యుడి అస్త్రం, గుండాల, ఆగస్టు 13 :-** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని రైతులపై నిరంకుశ తత్వాన్ని అవలంబిస్తుందని, అఖిలపక్ష నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ కొమరం శాంతయ్య, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు, ఎస్ కే యం పిలుపు మేరకు బుధవారం రోజున మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేందుకే నల్ల చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆయన చెప్పే పనులను దేశ ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు, విదేశాలకు పంపే ఆహార పదార్థాలకు అధిక మొత్తంలో సుంకం విధిస్తూ దేశ రైతుల ఆదాయానికి గండి కొడుతున్న ఏమాత్రం నరేంద్ర మోడీ పట్టించుకోవటం లేదని అన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసే రైతులపై కేసులు పెడుతున్నారే తప్ప రైతాంగ సమస్యలను తీర్చే విధంగా ఏ మాత్రం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపటం లేదని అన్నారు. ఇదే నిరంకుశ తత్వం అవలంబిస్తే రానున్న ఎన్నికల్లో బిజెపికి రైతులతో పాటు దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. రైతులను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వానికైనా రైతులు తగిన మూల్యం చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నరేష్, పెండకట్ల పెంటన్న, వై వెంకన్న, ఈసం కృష్ణ, మాస్ లైన్ నాయకులు, శంకరన్న, తెల్లం రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గడ్డం వీరన్న, బొమ్మెర్ల సతీష్, శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు మానాల ఉపేందర్, మాతాల అశోక్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ పట్టణంలో యూరియా కోసం రైతుల ఆందోళన

**స్టాక్ బోర్డును ఏర్పాటుచేసిన వ్యవసాయ శాఖ అధికారులు..**

**సిద్దిపేట జిల్లా :-** గజ్వేల్ పట్టణంలో ఎరువుల విక్రయ కేంద్రం వద్ద యూరియా స్టాక్ లేదు అని బోర్డును ఏర్పాటు చేసిన గజ్వేల్ వ్యవసాయ శాఖ అధికారులు. ఉదయం 6 గంటల నుండి యూరియా కోసం పడిగాపు కాస్తు ఎదురుచూస్తున్నా రైతాంగం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు యూరియా అందుబాటులో ఉందని ప్రగల్బాలు పలుకుతుంటే నిత్యం యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో వ్యవసాయ శాఖ అధికారుల తప్పిదమా లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదా అని ప్రశ్నిస్తున్న రైతులు. తెలంగాణ రాష్ట్రంలో ఇంతకు మునుపు కేసీఆర్ పాలనలో ఎలాంటి రైతులకు ఎరువుల కొరత కరెంటు సాగునీరు కష్టాలు కొరత లేకుండా ఉండేదని, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వచ్చాక రైతులను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కుర్చీల కోసం కొట్లాట, కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు తో కొట్లాటలతోనే సరిపోతుంది తప్ప రైతులు అనుభవిస్తున్న గోసను ఎన్నడూ పట్టించుకున్న దాఖలు లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు




## ఖేల్లో ఇండియా నేషనల్ కి సెలెక్ట్ అయినా జనగామ జిల్లా బాశెట్టి వై విజ్ఞ





**జనగామ,ఆగస్టు 13 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.జనగామ జిల్లాకి చెందిన భశెట్టి వై విజ్ఞ గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ కావడం జరిగింది. జనగామ జిల్లా టైక్వాండో అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకశిలా పబ్లిక్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్న వైవిజ్ఞా ఖేల్ లో ఇండియా టైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ అయినందు కు జనగామ జిల్లా పేరుని నిలబెట్టిన వైవిజ్ఞాకి వారి తల్లిదండ్రులకు అభినందించారు. మాస్టర్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ వై విజ్ఞ నేషనల్ లో కూడా గోల్డ్ మెడల్ సాధించాలని ఆశిస్తున్నాము. మాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

## ట్రాఫిక్ సిఐ మురళి ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు




**సిద్దిపేట జిల్లా** గజ్వేల్ పట్టణ కేంద్రంలోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు ట్రాఫిక్ సిఐ మురళి ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్, డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ డ్రగ్స్ పై అందరికీ అవగాహన ఉండాలని డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల కోసం బిజెపి భరోసా



గతంలో నవోదయ విద్యాలయంలో, సీసీ రోడ్డు కోసం సీతారాంపల్లి గ్రామ కార్యకర్తలు మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి గాను నేడు రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేపీ బరోసా కార్యక్రమంలో శ్రీ మాధవనేనీ రఘునందన్ రావు గారు ఈ యొక్క సీసీ రోడ్ కోసం 13.లక్షల రూపాయలు ఎస్టిమేషన్ ప్రకారం మంజూరు చేస్తానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, బూత్ అధ్యక్షులు రేన్ దాస్, బీజేవైఎం గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ మరియు మాజీ బూత్ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ టి పి పి ప్లాంట్ సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది ఓవర్ యాక్షన్




**సామాన్యుడి అస్త్రం న్యూస్**
**మంచిర్యాల ఆగష్టు 13**

మంచిర్యాల జిల్లా జైపూర్ ప్లాంట్ లో గత కొద్ది రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారూ ప్లాంట్ భద్రత సిబ్బంది తనికి చేసే సమయం లో ఉద్యోగుల తో కాంట్రాక్ట్ కార్మికుల తో దురుసుగా ప్రవర్తిస్తున్నారు సిబ్బంది తనిఖీ చేసే సమయం లో అందరికీ ఒకే రూల్స్ ఉన్న కూడా భద్రాత సిబ్బంది అధీనం లో పని చేస్తున్న కార్మికులను మాత్రం చూసి చూడనట్టు ఉంటున్నారు మరి అన్ని రూల్స్ వాళ్ళకి వర్తించవా భద్రత సిబ్బంది అధీనం లో పని చేసే కాంట్రాక్ట్ కార్మికుల మీద ఎందుకు అంత దృష్టి పెట్టడం లేదు. దీని పైన అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాం

# ఆగస్టు 16న షాద్ నగర్ లో నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలి..

పెన్షన్ దారుల సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న మందకృష్ణ మాదిగ..

వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలి..

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ నందు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జోగు నాగభూషణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా నెలకు వెయ్యి కోట్ల చొప్పున 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించి కాళ్లులేనోళ్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ డబ్బులను ఎగగొట్టడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదని మండిపడ్డారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే పేదల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచరు ప్రతిపక్షం అడగరు..? ఇద్దెక్కడి న్యాయమని ప్రశ్నించారు. అందాల పోటీలకు, భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో, యాడ్ ల పేరుతో వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు, కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయస్సు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత కల్గిన ఇతర రోగులకు పెన్షన్ పెంచకుండా ఎందుకు అన్యాయం చేస్తున్నావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తమని అందుకోసం సెప్టెంబర్ 3 లోపు పెన్షన్ పెంచకపోతే 3న హైదరాబాదు స్టేడియంలో పెన్షన్ దారుల గర్జన మహాసభ నిర్వహించి పెన్షన్ దారుల శక్తి ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ పేదల కోసం జరిగే చేయూత పెన్షన్ దారుల ఆవేదన సభ షాద్ నగర్ లో జరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామం



నుండి పెన్షన్ దారులు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కళ్లేపల్లి బాలరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ, చెన్నగల్ల అశోక్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, ఎమ్మార్పీఎస్ నందిగామ ఇంచార్జి చెన్నగల్ల శ్రవణ్ మాదిగ, గూడెం ప్రవీణ్ మాదిగ, జంగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు...

# బంజారా భవన్ భూమిని సర్వే చేసి హద్దుబందులు కేటాయించండి..

ఆర్డిఓ సూపరిండెంట్ జ్యోతికి గిరిజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేత..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ప్రభుత్వం కేటాయించిన బంజార భవన్ భూమిని ఆక్రమణ నుండి కాపాడి హద్దు బందులు చూపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం లంబడాకుల పోరాట సమితి షాద్ నగర్ ఆర్డిఓ సూపర్ఇండెంట్ జ్యోతి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శీను నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులు మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గంలోనీ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 12/ ఒక ఎకరా ప్రభుత్వ భూమిని తేదీ 03-8-2023 జీవో నెంబర్ /176/2023-24 ద్వారా బంజారా భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడంతోపాటు నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు అంచనా వేసి కేటాయించడం జరిగిందని అట్టి భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం జరిగిందని కావున బంజారా భవన్ భూమిని కబ్జా నుంచి కాపాడి బంజారా భవన్ నిర్మాణం కోసం హద్దు బందులు చూపించాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కోరుతున్నామని వారు



అన్నారు లేని పక్షంలో గిరిజనులందుని ఏకం చేసి కబ్జా నుంచి తిరిగి తీసుకునే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు నిర్మించిన గద్దెను కూల్చిన దేశద్రోహులు

**సిద్దిపేట జిల్లా:- గజ్వేల్** స్వాతంత్ర సమరయోధుడు యువతకు స్ఫూర్తి దేశ స్వాతంత్ర పోరాటం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాయినటువంటి మహోన్నత వ్యక్తి షాహిద్ భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటు కొరకు గజ్వేల్ లోని వివిధ టీచర్ల సంఘాలు ప్రజా సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్ ఐఓసీ గ్రౌండ్ వద్ద డివైడర్ పైన భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటు కొరకు నిర్మాణం చేసినటువంటి గద్దెను నిన్న అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని దేశద్రోహులు గద్దెను కూల్చి వేయడం జరిగింది. ఈ దుర్మార్గపు ఘటనపై ఉపాధ్యాయ సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు,వివిధ ప్రజాసంఘాల నాయకులు, మరియు యువజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు విగ్రహ నిర్మాణం వద్ద నిరసన తెలుపుతూ, దేశ స్వతంత్ర పోరాటం కోసం ప్రాణాలను తునప్రాయంగా అర్పించినటువంటి భగత్ సింగ్ గద్దెను కూల్చేటువంటి దేశద్రోహులు గజ్వేల్ ప్రాంతంలో ఉండటం ఇది ముమ్మాటికీ మనందరికీ సిగ్గుచేటు అన్నరు. ఈ ఘటనపై విచారణ చెపట్టి వెంటనే అరెస్టు చేయాలని చేయాలని గజ్వేల్ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు రామచంద్రం గారు రాజేశం గారు రాజులు గారు టిపిటిఎఫ్ జోన్ కన్వీనర్ శ్రీనివాస్ గారు యూటీఎఫ్ వలి అహ్మద్ సిపిఐ మండల కార్యదర్శి శివలింగ కృష్ణ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



సిఐటియు జిల్లా నాయకులు బండ్ల సామి ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాల కుమార్ మరియు వివిధ ప్రజా సంఘ నాయకులు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కలు పంపిణీ కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 13** ఈ రోజు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక అదనపు కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పచ్చదనం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుతో భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పచ్చని ప్రదేశాలను విస్తరించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో నిరంతరంగా కొనసాగుతున్న చేనేత కార్మికుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**తేదీ 13/8/2025 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని, ప్రభుత్వ అధికారులు కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో లబ్ధిదారులకు సలహా సూచనలు ఇస్తూ స్టేజి వైస్ గా సత్వరమే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసు కుంటున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి తెలిపినారు. ఈ సందర్భంగా ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత కార్మికులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ముగ్గులు పోసి ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు మాజీ సర్పంచి చేరాల చంద్రకళ మాజీ ఉపసర్పంచి మౌటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేద్దాం

దేశభక్తిని చాటుదాం: రామకోటి రామరాజు

జాతీయ జెండాల ఆవిష్కరణ మహోత్సవం

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మనదేశం

79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపైన రామకోటి సంస్థ



79వ స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఆగస్టు 15న ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను ఎగరవేయాలని బుధవారం నాడు జాతీయ జెండాలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైనా మన మూడు రంగుల జెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటాన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మనదేశం అన్నారు. సర్వ మతాలకు మన భారతదేశం పుట్టినిల్లు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి కోసం ప్రతి ఒక్కరం జెండా ఎగరవేయాలన్నారు.

## మాదక ద్రవ్యాల( డ్రగ్స్) నిరోధక ప్రతిజ్ఞ.


డ్రగ్స్ రహిత సమాజంగా అందరం రూపొందించుకోవాలి




**తేదీ 13/8/2025 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్ ఈరోజు కమలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగంగా మార్కెట్ యార్డులోని దాదాపు 40 మంది హమాలీ కార్మికుల చేత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ (డ్రగ్స్) మాదక ద్రవ్యాల నిరోధ ప్రతిజ్ఞ చేయించినారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, ఎక్కడ డ్రగ్స్ సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేసి సమాజాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఝాన్సీ రాణి ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డులోని హమాలీ కార్మికులతో పాటు మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్ములనపై అవగాహనా కార్యక్రామం

**సామాన్యుడి అస్త్రం న్యూస్ అశ్వారావుపేట ఆగష్టు 14** అశ్వారావుపేట పోలీస్ అద్వర్యంలో కార్యక్రమం స్తానిక వి కే డి వి కళాశాలలో అవగాహన సదస్సు నాషాముక్త్ భారత్ అవేర్నాస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అశ్వారావుపేట పోలీస్ శాఖ అద్వర్యంలో స్తానిక వి కే డి వి కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. డ్రగ్స్ వల్ల జరిగే అనర్దాలను విద్యార్థులకు వివరించారు. మరియు డ్రగ్స్ నిర్మూలనకు తీసుకునే చర్యలను విద్యార్థులకు తెలియచేశారు. అనతరం మరకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్కెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్ హెచ్ ఓ యయాతి రాజు,ఎస్అ ఐ అఖిల,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,వి కే డి వి కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు



# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం





**- మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 13** నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ (ఎ ఎమ్ బీ ఎ) ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత మహిళలు ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు. సీపీ గారు పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్ యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్ పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

**అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

**అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 13** రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి**

రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు చెరువుల వద్దకు వెళ్ళరాదు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి



పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి . వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు

# దేశ సార్వభౌమత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక మన మువ్వన్నెల జెండా

**దేశ భక్తికి, సమగ్రతకు, జాతీయ భావానికి, ఐక్యతకు కూడా ప్రతిబింబం ఈ మూడు రంగుల జెండా**

**తేదీ13/8/2025 సామాన్యుడి అస్త్రం** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అఖిల్ దేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పతాకాన్ని మించిన సాధనం ఏముంటుందని, అందుకే మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు కిందట 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, గూడూరి శ్రీనివాస్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, అప్పం మధు, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి



రాజేష్, కొండ్లె నగేష్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్ మురికి మహేష్, మేడిపల్లి మహేష్, ఆకుల పోచయ్య సిరియాల విజయ్ శ్రీవర్తి ప్రవీణ్, రోషన్, బోనగిరి ప్రణీత్, ముకుందా సుధాకర్, నాగపురి విజయ్ అప్పాల రవిందర్, మ్యాదరి శంకర్, మల్లాడి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జమాతే- ఉల్మ - నూతన కమిటీ ఏర్పాటు




**తేదీ 13/08/25 సామాన్యుడి అస్త్రం** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణం జమాతే- ఉల్మ్- నూతన కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ నజీర్ ఖురేషి మౌలానా మరియు ఫసియుద్దీన్ మొహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఇట్టి కార్యక్రమంలోని హుజురాబాద్ మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మరియు కరీంనగర్ జిల్లా ముఫ్టీ గాయశుద్దీన్ ఆధ్వర్యంలో మన జమ్మికుంటలో ని మజిదే ఖాదర్ హలీమా మౌలానా నజీర్ ఖురేషి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ముస్లిం మత పెద్దలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ముఫతి గాయశుద్దీన్ మాట్లాడుతూ ఈ యొక్క జమాతే- ఉల్-మ్, అందరం కలిసికట్టుగా పని చేయాలని ప్రతి ముస్లిం పౌరుని మీద హక్కు ఉందని మరియు ముందుకు సాగించాలని వారు కోరారు ఇట్టి కార్యక్రమంలోని, ఇమ్రాన్ మౌలానా, జమ్మికుంట కబ్రిస్తాన్ కిద్మాత్ అధ్యక్షులు, సలీం భాయ్, మజీదే ఖాదర్ హలీమా సెక్రెటరీ సర్వర్, బాగ్దాద్, మజిదే సైతని, ( ఆబాది జమ్మికుంట ) సదర్, మొహమ్మద్ హబీబ్, సిటీ కేబుల్ బాబా, సాదిక్, ఫయాజ్, తదితరులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ ని అభినందించిన డీసీపీ



**సామాన్యుడి అస్త్రంన్యూస్ గోదావరిఖని ఆగస్టు 13** మంథని మండలానికి చెందిన కానిస్టేబుల్ శివకుమార్ ను పెద్దపెల్లి డీసీపీ కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించారు మంథని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివకుమార్ పలు కేసు విషయాల్లో చురుగ్గా పనిచేశారు. ఈ క్రమంలో ఇటీవల బసంత్ నగర్ లో జరిగిన ఓ చోరీ కేసును చాకచక్యంగా ఛేదించాడు. వరుసగా రెండు దొంగతనాలు జరగగా సంబంధించిన దొంగలను పట్టుకోవడంతోపాటు సుమారు 5 తులాల బంగారం, వెండి ఆభరణాలు రికవరీ చేయించారు. అంకితభావంతో పనిచేసిన కానిస్టేబుల్ ని డీసీపీ, పెద్దపెల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై స్వామి చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందజేశారు.

## విద్యార్థుల్లో డ్రగ్ నివారణపై ప్రతిజ్ఞ

**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో బుధవారం ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకంతో కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. చిన్న వయసులో మత్తు పదార్థాలకు అలవాటు పడటం భవిష్యత్తును చెడగొడుతుందని, అటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ గాని ఇతర మత్తు పదార్థాలకి బానిస అయినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తగిన కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని లేదా వినియోగిస్తున్నారని గమనించినవారు తక్షణమే డయల్ 100 లేదా 1908 నంబర్కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా మారి, ఇతరులకు కూడా ఈ అవగాహనను పంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిక కథనాలు కు స్పందన

**ఎంక్వయిరీ చేసిన సబ్ డి ఎఫ్ ఓ**



**దేవీపట్నం మండలం. సామాన్యుడు అస్త్రం** మండలంలో కమలంపాలం సెంటర్లో ఫారెస్ట్ శాఖ అధికారులు వ్యాపారస్తు పదివేలు డిమాండ్ చేసిన వీడియో వైరల్ కావడం పలు పత్రికలో వచ్చిన కథనాలు పైన రంపచోడవరం సబ్ డి ఎఫ్ ఓ బుధవారం ఎంక్వైరీ చేసి నివేదిక డిఎఫ్ఓ రవీంద్రబాబుకు ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది అని సబ్ డి ఎఫ్ ఓ తెలియజేశారు. ఉన్నతాధికారులు నివేదికని పరిశీలించి డబ్బులు డిమాండ్ చేసిన అధికారులు పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# అధికారులంతా అప్రమత్తంగా ఉండండి

**అవసరమైతే తప్పా ప్రజలు ఎవరు బయటకు రావద్దు**

**అధికారులు వెంటనే ముందస్తు సహాయక చర్యలు చేపట్టండి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**తేదీ13/08/2025 సామాన్యుడి అస్త్రం** హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, హుజురాబాద్ నియోజకవర్గం లోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్షాకాలం సందర్భంగా అధికారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుందన్నారు. రానున్న మూడు రోజుల్లో నిస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున హుజురాబాద్ నియోజకవర్గం లో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విపత్తునైనా ఎదుకోవడానికి అదికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తాను కూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజలకు అందుబాటులోనే ఉంటానని ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తిన తనకు సమాచారం అందిస్తే అధికారులను పంపించి వెంటనే రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే అవసరమైతే ప్రజలకు సహాయం అందించేందుకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టం , ప్రాణం నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలకు వర్షాల వల్ల ఏ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గం లోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసే అప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# శ్రీ మాత పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాలు:





**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (కల్వకుర్తి): కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. దేవాలయానికి కావలసిన అన్ని విధాల సహాయ సహకారాలు అందించి దేవాలయాల నిర్మాణాలకు తన ట్రస్టు ద్వారా సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా పేద విద్యార్థులను ఉన్నంత చదువులకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించి వారి పై చదువులకు సహాయపడ్డారు. శ్రీ మాతా పోచమ్మ బోనాల కార్యక్రమాల్లో ఆడపడుచులతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావండ్ల మధు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ మరియు తెలంగాణ జాగృతి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు దారముని గణేష్ మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు,తాళ్ల సురేష్ గౌడ్, రవి, నల్ల వారి పల్లి వంశీ, అల్లుడు కృష్ణ, కేశవులు,వాహేద్, ఖాదర్, గుండియా నాయక్,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం





**బి పాల్గొన్న రాష్ట ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బి**

**లబ్ధిదారులకు చీర సారే పెట్టిన రాష్ట్ర ప్రభుత్వ విప్**

**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశించిన ఇందిరమ్మ ఇల్లు మొట్టమొదటిగా కోనరావుపేట మండలంలో గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. కోనారావుపేట మండలం కొలనూరు గొల్లపల్లి గ్రామంలో కళకుంట్ల లక్ష్మణ్ రావు, రమణ దంపతులు ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం బుధవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చీర సారే పెట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మా కలల ఇల్లు ఈరోజు సాకారం అయ్యిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ గృహాల కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, లబ్ధిదారులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిన ప్రకాశం జిల్లాకలెక్టర్)

**( తమీమ్ అన్సారీయా)**



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక : డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. స్థానికంగా ఉన్న కాలువలు, వాగులు, వంకలు, ఇతర నీటి వనరులు ఉధృతంగా ప్రవహిస్తున్న చోట అటువైపుగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలను ఆయా ప్రాంతాలలో కాపలాగా ఉంచాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల ఉన్నతా ధికారులకు కూడా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైనా, సహాయం అవసరమైనా ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నంబరుతో ఈనెల 16వ తేదీ వరకు 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేశారు. రెవిన్యూ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూములో షిఫ్టులు వారీగా పని చేసేలావిధులనుకేటాయించారు. ఇదేవిధంగా మండల, డివిజన్ల స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## (పెద్దారవీడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి. సాంబశివయ్య)




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా పెద్దారవీడు ఎస్సై గా సాంబశివయ్య బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సిసిఎస్ నుండి వచ్చిన ఆయన గతంలో త్రిపురాంతకం, కొమరోలు మండలలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబశివరావును పోలీస్ సిబ్బంది అభినందించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి అనిల్ కుమార్ వి ఆర్ కి బదిలీ అయిన విషయం తెలిసింది.

## బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల :** బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనిజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ కొనియాడారు.బుధవారం పట్టణంలోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం నాయకులతోజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు.ఈ సంధర్భంగాజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూతెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారన్నారు.సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని, కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం అన్నారు.375 సంవత్సరాల క్రితమే కుల,మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు పాపన్న అని కొనియాడారు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా ఆమే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వనపర్తి :** రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవ లసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24×7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు. ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు. ?

## మాదక ద్రవ్యాలను నిరోదించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

**జగిత్యాల :** మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు .అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో శశికళా,డీసీఆర్బీ,ఎస్బీ,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్,ఆర్ఐ లు కిరణ్ కుమార్, సైదులు,ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయలల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు

**జగిత్యాల :** భద్రత చర్యలో భాగంగా జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో, బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్ సహకారంతో భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఆలయ ప్రధాన ద్వారం , మండపాలు, భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు మరియు పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు.అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమైన ఆలయాలు,పుణ్యక్షేత్రాలు,పండుగలు, ప్రత్యేక రోజుల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు.ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.ఈ





## సీక్రెట్స్ రివీల్ చేయకండి: హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు కలిసి నటించిన వార్ 2 చిత్రం మరికొన్ని గంటల్లో(ఆగస్ట్ 14) ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ అవుతుండడంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు. "వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్ పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి. స్పాయిలర్‌లను ఆపండి. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమానులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు.

## నిధి అగర్వాల్‌కు ప్రభాస్ సర్‌ప్రైజ్.. అదేంటో తెలుసా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఆహార ప్రియుడని మనకు తెలిసిందే. అంతేకాదు.. అతిథులకు మర్యాద చేయడంలో ఇంకా ముందుంటారు. అది సెట్‌లో అయినా.. ఇంట్లో అయినా సరే కడుపునిండా భోజనం పెట్టే పంపిస్తాడు. అలా ఇప్పటికే షూటింగ్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలకు సైతం భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. తాజాగా హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి ?అగర్వాల్‌కు భోజనం పంపించారు మన ప్రభాస్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ప్రభాస్‌తో పాటు వంశీకి ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. ఆంధ్ర వంటకాలతో పాటు అద్భుతమైన మీల్స్ దొరికాయని సంతోషం వ్యక్తం చేసింది. ప్రభాస్ హీరోగా వస్తోన్న రొమాంటిక్ హారర్ ఫిల్మ్ ది రాజాసాబ్‌లో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. ది రాజాసాబ్ విడుదల తేదీని ఫిక్స్ చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 5 థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్, మాళవిక మోహన్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఏపీకి ప్రభుత్వ కారులో నిధి అగర్వాల్ ప్రయాణించారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు వెళ్లిన నిధి అగర్వాల్‌కు ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని బోర్డ్ ఉన్న కారులో వెళ్లారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలొచ్చాయి. ఆ తర్వాత ఆ కారు ఏర్పాటులో తన ప్రమేయం లేదంటూ క్లారిటీ ఇస్తూ లేఖను పోస్ట్ చేసింది. గతనెల రిలీజైన హరిహర వీరమల్లులో హీరోయిన్‌గా నిధి అగర్వాల్ కనిపించింది.

## నా లక్ష్యం స్టార్ అవడం కాదు.. మిరాయి హీరో తేజ సజ్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు యంగ్ యాక్టర్ తేజ సజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నాడు తేజ సజ్జా. అయితే ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశాడు. తేజ సజ్జా తన లక్ష్యం స్టార్ అవడం కాదన్నాడు. మెగాస్టార్లు దశాబ్ధాలుగా తయారవుతారని తేజ సజ్జా అభిప్రాయపడ్డాడు. హనుమాన్ తర్వాత నా లక్ష్యాలు మారిపోయాయి. నేను ఓ స్టార్ అవాలనుకోవడం లేదు. నాకు ప్రత్యేకించి యువ ప్రేక్షకులపై ప్రభావం చూపించే సినిమాలు తీయాలనుంది. ఇంకో 15-20 సంవత్సరాల తర్వాత కూడా జనాలు నన్ను జాంబిరెడ్డి యాక్టర్‌గానే గుర్తుంచుకుంటారని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



## అమ్మాయి సినిమా చేయడం అంత ఈజీ కాదంటూ ఏడ్చేసిన హీరోయిన్

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ మూవీ పరదా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదల కానుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మంగళవారం నాడు విజయవాడలో జరిగిన పరదా ఈవెంట్‌లో అనుపమ కన్నీళ్లు పెట్టుకుంది. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పూర్తి చేసిన సినిమా పరదా. దయచేసి ఈ సినిమాకు సపోర్ట్ చేయండి అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఎందుకిలా ఎమోషనల్ అవుతున్నారన్న ప్రశ్నకు.. ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఒకమ్మాయి సినిమా చేసి ముందుకు రావడం అంత సులువేమీ కాదు. మూవీ చేయడానికన్నా దాన్ని రిలీజ్ చేయడానికే ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. నా సినిమా కాబట్టి చూడమని చెప్పడం లేదు. నేను చేసిన సినిమాల్లోనే సగం నాకు నచ్చవు. విమర్శిస్తూ ఉంటాను. కానీ, ఈ మూవీలో నేను విమర్శించడానికేం లేదు అంటూ ఏడ్చేసింది.

# సర్కారుకు షాక్!

-మొదటిపేజీ తరువాయి

అమేర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా చేసిన ప్రమాణ స్వీకారాలు రద్దయినట్టయ్యింది. గవర్నర్ కోటాకు సంబంధించి భవిష్యత్తులో జరిగే నామినేషన్లు సుప్రీంకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. కోదండరాం, అమేర్ అలీఖాన్‌ల నామినేషన్‌ను సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం మధ్యంతర తీర్పు ఇచ్చింది.

వారు ఎమ్మెల్సీలుగా మండలిలో తిరిగి ప్రవేశించాలంటే మళ్లీ సిఫారసు చేయబడాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉండకూడదనే వాదనను తిరస్కరిస్తూ, 'అప్పట్లో పిటిషనర్ల పేర్లు తిరస్కరించినప్పుడు కూడా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగానే ఉన్నాయి..' అని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

**సిఫారసులు.. తిరస్కరణ.. సిఫారసులు**

2023 జూలైలో అప్పటి సీఎం కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సిఫారసు చేసింది. అయితే సెప్టెంబర్‌లో అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. వారికి రాజకీయ నేపథ్యం ఉండటాన్ని ప్రస్తావించడంతో పాటు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)కు అనుగుణంగా వారి నియామకాలు లేవని పేర్కొంటూ వారి నామినేషన్లను తిరస్కరించారు.

కాగా 2023 చివర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమేర్ అలీ ఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. ఈ నామినేషన్లతో పాటు, గవర్నర్ తమ నామినేషన్లను తిరస్కరించడాన్ని దాసోజు, కుర్ర హైకోర్టులో సవాలు చేశారు. ఈ నేపథ్యంలో 2024 మార్చిలో హైకోర్టు.. గవర్నర్ తిరస్కరణను రద్దు చేయడంతో పాటు కొత్త



నామినేషన్లను కూడా కొట్టివేసింది. గవర్నర్ మంత్రివర్గ సలహా మేరకే వ్యవహరించాలని, సవరణలు కోరే హక్కు మాత్రమే ఉందని కోర్టు స్పష్టం చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లగా, 2024 ఆగస్టు 14న ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వుపై స్టే ఇచ్చింది. కోదండరాం, అమేర్ అలీ ఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసుకోవడానికి అనుమతించింది. అయితే వారి నామినేషన్లు తుది తీర్పుకు లోబడి ఉంటాయని తెలిపింది. తాజాగా బుధవారం జరిగిన వాదనల అనంతరం మధ్యంతర ఉత్తర్వును సవరించింది. మధ్యంతర ఉత్తర్వు ఆధారంగా తీసుకున్న అన్ని చర్యలు, అందులో ప్రమాణ స్వీకారాలు కూడా రద్దు అవుతాయని స్పష్టం చేసింది. ఇకపై ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం జరిగే ఏ కొత్త నామినేషన్లు అయినా, సెప్టెంబర్ 17న జరిగే విచారణ తర్వాత వచ్చే తుది తీర్పుపైనే ఆధారపడి ఉంటాయని తెలిపింది.

కాగా గవర్నర్ తరఫున వాదించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సిఫారసు మేరకే గవర్నర్ ఆమోదం తెలిపారని వాదించారు. పిటిషనర్లు తమ నామినేషన్ల అమలును కాదు, గవర్నర్ తిరస్కరణను సవాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ పూర్తిగా రాజ్యాంగపరమైన విధానాన్నే అనుసరించారని చెప్పారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్ వాదించారు. గవర్నర్.. 'హైకోర్టుకు నేనుజవాబు చెప్పాల్సిన అవసరం లేదు..' అని చెప్పారని తెలియజేయగా, 'చాలా దురదృష్టకరం' అని జస్టిస్ విక్రమ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

# భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు?భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది.మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం..



మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ ఔమీ రెడ్డి వివరించారు.ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

# ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!

-మొదటిపేజీ తరువాయి

ధర్మాసనం ఈ కేసును విచారించింది. కోర్టు ఆదేశాల మేరకు చెట్ల నరికివేతను పూర్తిగా నిలిపివేసినట్లు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ అభివృద్ధి సుస్థిరంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పర్యావరణం, వన్యప్రాణుల ప్రయోజనాలను కాపాడుతూనే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తే గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తామని తెలిపారు. అయితే సమగ్ర ప్రణాళిక తయారు కోసం ఆరు వారాల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

ఏం జరిగింది?

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని ఈ భూమిలో ఐటీ మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ద్వారా వేలం వేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం పెద్ద ఎత్తున చెట్లను నరికివేయడంతో పర్యావరణవేత్తలు, యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఆందోళన చేపట్టారు. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఏప్రిల్‌లో విచారణ ప్రారంభించింది. ఏప్రిల్ 3న చెట్ల నరికివేతపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు, క్షేత్రస్థాయి పరిశీలనకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ)ని ఆదేశించింది. జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం, గతంలో విచారణ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నరికివేసిన అడవిని పునరుద్ధరించాలని, లేదంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపాల్సి ఉంటుందని మే నెలలో




హెచ్చరించింది. మంచి ప్రతిపాదనతో వస్తే కేసును ఉపసంహరించుకుంటామని, అయితే ధ్వంసమైన అడవిని మాత్రం కచ్చితంగా పునరుద్ధరించాలని కోర్టు స్పష్టం చేసింది.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్దేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల్లో అలర్ట్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాని సూచించారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు: మంత్రి ఉత్తమ్**

నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటిపారుదల శాఖలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టులు, అనకట్టలు, కాల్వలతో పాటు చెరువులపై నిఘా పెంచాలని దిశానిర్దేశం చేశారు. విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గ నిర్దేశం చేశారు.

## కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ నియామకం రద్దు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం బీఆర్ఎస్ నేతల పిటిషన్‌పై సుప్రీం ఇవాళ కీలక తీర్పును వెల్లడించింది. కోదండరామ్, అమీర్ అలి ఖాన్‌ల నియామకాల స్టేవిధించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది.

**తీర్పు ఇలా వస్తుందని అనుకోలేదు: ఆమీర్ అలీ ఖాన్**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియాకం రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పుపై ఆమీర్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతాను. కొద్ది సేపటి క్రితమే సుప్రీం కోర్టులో జరిగిన విషయాల గురించి తెలుసుకున్నారు. నేను మొన్నటి వరకు జర్నలిస్టును. నాకు ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదు. నాటి ప్రభుత్వ పెద్దలు ఇంకా ఏం మాట్లాడలేదు.ఇదే అంశంపై న్యాయ పోరాటం చేస్తాం' అని అన్నారు.

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడం జరిగింది. రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ.. అన్ని అనుమతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు అక్కడ ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యలతో అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**తెలంగాణ పట్ల ఎందుకింత వివక్ష..**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక పరిపాలనా లోపం కాదని.. తెలంగాణ పట్ల కావాలని చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ అని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల హామీలు, స్పష్టమైన ప్రణాళిక ఉన్న ఒక రాష్ట్రాన్ని పక్కన పెట్టి.. కేవలం కాగితాలపై ఉన్న ఒక ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు.

**కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి..**
**పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా, లేకపోయినా.. ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు

## 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై తాజాగా యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ తాజాగా వెల్లడించింది. అయితే పదో తరగతి పరీక్షల్లో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని, 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులకు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిజానికి, పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. దీంతో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాదికి అసలు ఇంటర్నల్ మార్కులు ఉంటాయా? లేదా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు క్లారిటీ లభించింది.